

# నల్లగొండ సత్యనిష్ఠ

నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి

07 బుధవారం అక్టోబర్ 2026 పేజీలు: 3

# ఏజెన్సీ నిరుద్యోగుల దీక్షలకు ఆదివాసీ సంక్షేమ పరిషత్ మద్దతు



- **జీవో నెంబర్ 3 స్థానంలో ప్రత్యామ్నాయ చట్టాన్ని తేవాలి: కుంజా శ్రీను డిమాండ్**
- **హక్కులు సాధనకు 7 న శాంతియుత ఐటీడీఏ ముట్టడికి నిరుద్యోగులు తరలి రావాలి**

**రంపచోడవరం-సత్య నిష్ఠ**

పోలవరం జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో జరుగుతున్న ఉద్యోగ నియామకాల అన్యాయాలపై ప్రశ్నిస్తూ ఐటీడీఏ కార్యాలయం ఎదుట ఏజెన్సీ నిరుద్యోగుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో గత వారం రోజులుగా చేపట్టిన నిరాహార దీక్షలకు ఆదివాసీ సంక్షేమ పరిషత్ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంత గిరిజన నిరుద్యోగులు తమ న్యాయమైన డిమాండ్ల కోసం రోజులు తరబడి దీక్షలు చేస్తున్నప్పటికీ ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ యంత్రాంగం స్పందించకపోవడం అత్యంత విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఇచ్చిన హామీలను విస్మరిస్తూ ప్రభుత్వం కాలయాపన చేస్తోందని, స్థానిక సంస్థల ఎన్నికలను అడ్డుపెట్టుకుని నిరుద్యోగులను మభ్యపెట్టాలని చూస్తే ఏజెన్సీ నిరుద్యోగులు సహించే పరిస్థితిలో లేరని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి గిరిజన నిరుద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, లేనిపక్షంలో రాబోయే రోజుల్లో ఏజెన్సీ నిరుద్యోగ రణభేరి మోగించి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని తీవ్రస్థాయిలో హెచ్చరించారు. గతంలో రద్దయిన జీవో నెంబర్ 3 స్థానంలో గిరిజన నిరుద్యోగుల ఉద్యోగ, ఉపాధి హక్కులకు పూర్తిస్థాయి చట్టభద్రత కల్పించేలా వెంటనే ఒక ప్రత్యామ్నాయ చట్టాన్ని షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియమక చట్టం తీసుకురావాలని కుంజా శ్రీను డిమాండ్ చేశారు. దాంతో పాటు ఐటీడీఏల పరిధిలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను గిరిజన అభ్యర్థులతోనే భర్తీ చేసేందుకు ప్రత్యేక డీఎస్సీ నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలని, ఏజెన్సీలోని అన్ని ప్రభుత్వ శాఖల్లో ఉన్న ఖాళీలు, బ్యాక్‌లాగ్ పోస్టులను ప్రత్యేక డ్రైవ్ ద్వారా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఆదివాసి నిరుద్యోగుల హక్కుల సాధన కోసం అక్టోబర్ 7న నిర్వహించ తలపెట్టిన శాంతియుత "ఐటీడీఏ ముట్టడి" కార్యక్రమానికి ఆదివాసీ సంక్షేమ పరిషత్ సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలిపారు. ఈ న్యాయపోరాటంలో ఏజెన్సీలోని గిరిజన నిరుద్యోగ యువత, విద్యార్థులు, ప్రజాసంఘాల నాయకులు మరియు గిరిజన మేధావులు పెద్ద ఎత్తున పాల్గొని 'ఐటీడీఏ ముట్టడి' కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆదివాసీ సంక్షేమ పరిషత్ నాయకులు, నిరుద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# త్రాగు నీరు కొరకు నూతన బోరు ఏర్పాటు



**కోదాడ - అక్టోబర్ 6 (సత్యన్నిష్ట)** సూర్యాపేట కోదాడ నియోజక వర్గం, నడిగూడెం మండల పరిధి లోని తెల్లబల్లి గ్రామం లో గత కొద్ది కాలం గా ఎస్ సి కాలని లో త్రాగు నీరు లేక ఇబ్బంది గా ఉండుట వలన గ్రామ ప్రజలు సమస్య ను సర్పంచ్ ఉప సర్పంచ్ లకు తెలియ చేయగా వారు సమస్య ను గుర్తించి కాలని లో, నీరు సమస్య తలేత్త కుండా నూతన బోరు వెయంచారు. నీళ్ళ కొరత తీర్చినందుకు గ్రామ ప్రజలు ఆనంద వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ విమలపంగు మరియు ఉప సర్పంచ్ లు వార్డు నెంబర్స్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మునిపంపులలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




- **20 ఏళ్ల తర్వాత కలిసిన పూర్వ విద్యార్థులు**
- **విద్యార్థుల సంతోషంతో ఆనందాలతో సాగిన ఆత్మీయ సమ్మేళనం**

**నల్గొండ- అక్టోబర్ 5( సత్యనిష్ట )**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం మునిపంపుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 20 సంవత్సరాల క్రితం ఒకే పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు చాలా కాలం తర్వాత ఒకచోట చేరి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ, ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ ఈ కార్యక్రమాన్ని ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ విద్యాభ్యాసంలో పాఠశాల, అప్పటి ఉపాధ్యాయులు అందించిన ప్రోత్సాహం, క్రమశిక్షణ, విలువలు తమ జీవితంలో ఎంతో ప్రభావం చూపాయని గుర్తు చేసుకున్నారు. అప్పట్లో తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను సన్మానించి, వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ, తమ వద్ద విద్యనభ్యసించిన విద్యార్థులు వివిధ రంగాల్లో స్థిరపడి మంచి స్థానాల్లో ఉండటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. విద్యార్థుల విజయమే ఉపాధ్యాయులకు నిజమైన సంతృప్తి అని పేర్కొన్నారు. పాఠశాల రోజుల్లో విద్యార్థులతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ పాత జ్ఞాపకాలను పంచుకున్నారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ, 20 సంవత్సరాల తర్వాత అందరం ఒకచోట కలుసుకోవడం ఎంతో ఆనందంగా, భావోద్వేగంగా ఉందన్నారు. పాఠశాలలో గడిపిన బాల్య జ్ఞాపకాలు, స్నేహితులతో కలిసి గడిపిన సమయం, ఉపాధ్యాయుల మందలింపులు, ప్రేమాభిమానాలు ఇప్పటికీ తమ మదిలో చెరిగిపోలేదన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు భవిష్యత్తులోనూ పాఠశాలతో అనుబంధాన్ని కొనసాగిస్తూ, ప్రస్తుత విద్యార్థులకు తమవంతు సహాయ సహకారాలు అందించాలని నిర్ణయించుకున్నారు. పాఠశాల అభివృద్ధికి, విద్యార్థులు సుమారుగా అక్షరాల 20000 రూపాయలు స్కూల్ బోర్డు తయారు చేపించి ఆరోజే స్కూలు ఆవరణంలో ఏర్పాటు చేశారని స్థానిక ప్రధానోపాధ్యాయులు దొడ్డి స్వామి తెలిపారు . 2004, 8వ తరగతిలో 140, మంది తో మొదలైన విద్యార్థులు తదుపరి పదవ తరగతి వచ్చేసరికి 106 మందితో పదవ తరగతి పరీక్షలు పూర్తిచేసుకుని 20 సంవత్సరాలుగా ఆయా ప్రాంతాలలో ఉద్యోగ బాధ్యతలలో గవర్నమెంట్ ఉద్యోగులుగా,వ్యవసాయ రంగం, వ్యాపార రంగం, ప్రైవేటు ఉద్యోగులుగా, స్థిరపడ్డారని విద్యార్థిని విద్యార్థులు తెలియజేశారు. అనంతరం ఉపాధ్యాయులతో కలిసి గ్రూప్ ఫొటోలు దిగుతూ ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఎంతో ఆత్మీయంగా ఆటపాటలతో ఉపాధ్యాయులు విద్యార్థులు నిత్య ప్రదర్శనలతో సాగిన ఈ సమ్మేళనం పూర్వ విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు చదువు చెప్పిన గురువులు నార్కట్పల్లి మండల ఎంఈఓ కూకుట్ల నరసింహా,కవిత, వెంకట్ రెడ్డి, శంభు లింగం, సత్యబాబు, కృష్ణయ్య, విశ్రాంతి ఉపాధ్యాయులు వెంకటయ్య, జనార్ధన్ రెడ్డి, విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తలసేమియా బాధితుల కోసం కోదాడలో మెగా రక్తదాన శిబిరం



**కోదాడ -అక్టోబర్ 6 (సత్యనిష్ట)** ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ ప్రజా జీవితం లో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభసందర్భంగా, ఆయన 76వ జన్మదినోత్స వాన్ని పురస్కరించుకుని దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న సేవా సంకల్ప్ అభియాన్లో భాగంగా కోదాడ నియోజకవర్గ స్థాయి లో తలసేమియా వ్యాధిగ్రస్తుల కోసం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. కోదాడ పట్టణంలోని పెరక హాస్టల్లో నిర్వహించిన ఈ రక్తదాన శిబిరాన్ని సూర్యాపేట జిల్లా బీజేపీ అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు డా. టి.ఎన్. విద్యాసాగర్ మాట్లాడుతూ, తలసేమియా బాధితులకు తరచూ రక్తం అవసర మవుతుందని, రక్తదానం ద్వారా వారి ప్రాణాలను కాపాడటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రక్తదానం చేయడం ఒక గొప్ప సామాజిక సేవ అని, యువత పెద్ద సంఖ్యలో రక్తదాన కార్యక్రమాల్లో పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమం లో కోదాడ నియోజకవర్గానికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు, యువత, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు. ఈ రక్తదాన శిబిరం మల్లె బోయిన వెంకటేష్ బాబు, కొదుమూరి ప్రవీణ్ కుమార్ పర్యవేక్షణలో విజయ వంతంగా నిర్వహించబడింది. తలసేమియా బాధితుల కోసం నిర్వహించిన ఈ సేవా కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కార్యక్రమ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. "రక్తదానం-ప్రాణదానం" అనే సందేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా సమాజం లో రక్తదానం పై అవగాహన కల్పించడంతో పాటు, తలసేమియా బాధితులకు అండగా నిలిచేలా ప్రజల్లో సేవా భావాన్ని చాటి చెప్పారు. కార్యక్రమం లో వంగవీటి శ్రీనివాస్ రావు, కటుకోజు నాగేంద్ర చారి, ప్రవీణ్, గోదేశ్ లక్ష్మణ్, పురుషోత్తం రెడ్డి, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## శంకుస్థాపన విజయవంతనికి కృషి చేసిన వారికి ప్రత్యేక అభినందనలు



**కోదాడ అక్టోబర్ 6 (సత్యనిష్ట)**ఈరోజు మన ప్రియతమ నాయకురాలు కోదాడ ఎమ్మెల్యే పద్మావతి అమ్మ ఆదేశానుసారం నడిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు మునగాల మండలం ఎస్.ఎం పేట వద్ద జరిగిన కమ్యూనిటీ కిచెన్ శంకుస్థాపన కార్యక్రమానికి మండలం లోని అన్ని గ్రామాల నుండి అనుకున్న దాని కంటే ఎక్కువ సంఖ్యలో వివిధ వాహనాల ద్వారా, బైకులతో కార్యకర్తలను తరలించిన అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులకు అన్ని గ్రామాల సర్పంచులకు అన్ని గ్రామాల లోని సీనియర్ నాయకులు వివిధ హోదాలలో ఉన్నటు వంటి నాయకులు అన్ని గ్రామాల యూత్ కాంగ్రెస్ నాయకులు అందరూ కలిసి కట్టుగా కార్యక్రమాన్ని విజయ వంతం చేసినందుకు మీ అందరికీ పేరు పేరునా మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను, ఏమైనా చిన్న చిన్న లోటు పాట్లు జరిగి ఉంటే సహృదయం తో మన్నించ గలరని కోరుతున్నాను. మొక్క బిక్షపతి నడిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తెలిపారు.

## విద్యుత్ ఇబ్బందులను తొలగించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది

- నడిగూడెం సర్పంచ్ దున్నా శ్రీనివాస్



**కోదాడ - అక్టోబర్ 6 (సత్యనిష్ట)** అధిక లోడుతో ఇబ్బంది పడుతూ విద్యుత్ సమస్యను ఎదుర్కొంటున్న రైతుల ఇబ్బందులు తొలగించేందుకు నాణ్యమైన త్రీఫేస్ విద్యుత్ ను అందించేందుకు తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చిత్త శుద్ధి తో పని చేస్తుందని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ అన్నారు. నడిగూడెం మండల కేంద్రంలో గల 33/11 కె.వి సబ్ స్టేషన్ నందు తరచూ బ్రేక్ డౌన్ ల వలన ఏర్పడుతున్న ఇబ్బందులను తొలగించేందుకు 5ఎంవిఏ పవర్ ట్రాన్స్ఫార్మర్ స్థానంలో మంగళవారం 8 ఎం వి ఏ పవర్ ట్రాన్స్ఫార్మర్ ను నూతనంగా అమర్చినట్లు తెలిపారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం రైతు పక్షపాతి గా పని చేస్తుందని రైతుల కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడుతుందని తెలిపారు. రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలు కోదాడ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. మండల విద్యుత్ అధికారి గణేష్ మాట్లాడు తూ నూతన పవర్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుతో అధిక లోడు ఇబ్బందులు తొలగి సబ్ స్టేషన్ పరిధిలోని అన్ని ఫీడర్లకు, అన్ని ఏజల్స్ కు నిరంత రాయంగా నాణ్య మైన త్రీఫేస్ విద్యుత్తు సరఫరా అందించ వచ్చు అని తెలిపారు. విద్యుత్ సమస్యలను తీర్చేందుకు ప్రయత్నిస్తున్నామని వినియోగదారులు సహకరించాలని కోరారు. కార్యక్రమం లో బృందావన పురం సర్పంచ్ కంభంపాటి సరిత చైతన్య, అసిస్టెంట్ ఇంజనీర్ బిక్షపతి, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస రావు, లైన్ మెన్ వేణు గోపాల్ రెడ్డి, అసిస్టెంట్ లైన్ మెన్ ఎల్లయ్య, విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మన అంగన్వాడి మన బాధ్యత



**కోదాడ - అక్టోబర్ 6 (సత్యనిష్ట)** మన అంగన్వాడి మన బాధ్యత అనే నినాదం తో మొదలైన తొమ్మిదవ జాతీయ పోషణ అభియాన్ కార్యక్రమం ఐసిడిఎస్ ప్రాజెక్టు కోదాడ పరిధిలో పబ్లిక్ క్లబ్ ఆడిటోరియం లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు హాజరై, ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం గురించి మాట్లాడుతూ పోషకాహార లోపాన్ని తగ్గించి ఆరోగ్య వంతమైన బిడ్డలకు జన్మని వ్వాలి, బిడ్డ ఆరోగ్యంగా పుట్టాలి అంటే తల్లి పోషకాహారాన్ని తీసుకోవాలి ఎలాంటి పోషకాహారాన్ని తీసుకోవాలి వివరించారు. అలాగే కోదాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ జీవి సత్యనారాయణ రావు మాట్లాడు తూ తల్లి గర్భంలో ఉన్నప్పటి నుండి పోషకాహార లోపం అనేది మొదలవు తుంది కాబట్టి గర్భిణిగా ఉన్నప్పటి నుంచి పోషకాహారం తీసు కోవాలి. పోషకాహారం తీసు కోవడం ద్వారా తల్లి బిడ్డ ఇద్దరు ఆరోగ్యంగా ఉంటారు. ఆరోగ్య కరమైన బిడ్డ పుట్టడం వల్ల దేశానికి ఆరోగ్యవంతమైన పౌరులను అందించ గలుగుతాము. ప్రతి రోజు అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చేటు వంటి ఒక పూట సంపూర్ణ భోజనం గర్భిణీ బాలింతలు తీసు కోవడం వల్ల పోషకాహార లోపాన్ని తగ్గించ వచ్చు పోషకాహార లోపాన్ని తరిమి వేయడం వల్ల దేశానికి ఆరోగ్య వంత మైన పౌరులను అందించగలము అన్నారు. మానవ వనరుల అభివృద్ధే దేశం యొక్క అభివృద్ధికి మూలం అన్నారు. అలాగే గర్భిణీలకు దాదాపు 50 మందికి శ్రీమంతాలు ప్రీ స్కూల్ కి కొత్తగా జాయిన్ అయ్యే పిల్లలకి అక్షరాభ్యాసం 6నెలలు నిండిన పిల్లలకి అన్నప్రాసన డిడబ్ల్యు ఓ నరసింహారావు ఆధ్వర్యం లోచేయడం జరిగింది. తర్వాత అంగన్వాడి టీచర్లు తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉండే ఆహారాలను తయారు చేసుకుని వచ్చి ప్రదర్శించడం జరిగింది. మన ప్రాంతంలో మనకి దొరికేటు వంటి ఆహార పదార్థాల తోనే ఆరోగ్యంగా ఎలా వండుకొని తినాలి అని వివరించారు. అవన్నీ కూడా అధికారులు పరిశీలించారు. టీచర్లని బాగా చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య పాత్ర వహించినటు వంటి కోదాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ సత్యనారాయణ, ఏసిడి పిఓ కిరణ్మయి, జిల్లాపోషణ అభియాన్ డిసి కృష్ణ, ఎక్స్టెన్షన్ ఆఫీసర్లు సరిత, సూర్య కళ, త్రివేణి, పూజ, వీణ, హబీబున్నిసా, పి సరిత, శ్రీలత, రజని మరియు కోదాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు పోషణ అభియాన్ బిసి ఫరీద్, డీఈవో వీరయ్య, అంగన్వాడీ టీచర్లు గర్భిణీ బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## ఫలించిన సామాజిక ఉద్యమకారుడు ముప్పిడి మారయ్య కృషి

**ప్రయాణికుల్లో ఖుషి**

**ముంబై-అక్టోబర్ 6 ( సత్య నిష్ట):**గతంలో వర్షాల కారణంగా ముంబై ఎల్టీటీ నుంచి విశాఖపట్నం వెళ్లే రైలు టైమింగ్ మారింది. ఉదయం 6:55కి బయలుదేరి రాత్రి 8:40కి సికింద్రాబాద్ చేరుకునే బండి, మధ్యాహ్నం 12 గంటలకు బయలుదేరి రాత్రి 1 గంటకు చేరేది. దీనివల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడేవారు. ఈ సందర్భంగా ముప్పిడి మారయ్య, తండ్రి ఎల్లయ్య, వయసు 68, కులం మాదిగ, వృత్తి తాపీ మేస్త్రీ, వ్యవసాయం, గ్రామం ఔరవాణి, మండలం నార్కట్ పల్లి, జిల్లా నల్గొండ నివాసి. ఈ రైల్వే టైమింగ్ను పరిశీలించిన నేను, 3 నెలల క్రితం ముంబై రైల్వే శాఖ మంత్రికి, సికింద్రాబాద్ రైల్వే శాఖ మంత్రికి పేపర్ స్టేట్మెంట్ ద్వారా రికమండేషన్ చేశాను. నా విజ్ఞప్తిని వారు మన్నించి, తిరిగి పాత టైమిం గ్ ప్రకారమే రైలును నడుపుతూ ప్రయాణికు లకు సేవ చేస్తున్నారు. వారికి ప్రయాణికుల ఒదరి తరపున నా శిరస్సు వంచి నమస్కరి స్తూ ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలుపుతూ నేనుసంతోషా వ్యక్తం చేస్తున్నాను. కానీ మన



భారతదేశం రైల్వే అధికారులు ప్రజల బాధలు అర్థం శేష కుంటు న్నారు కానీ నార్కెట్పల్లి పిఎస్లో పోలీస్ అధికారులు కొందరు ప్రజల మీద మీద అక్రమ కేసులు కేసులు పెట్టి. బెదిరిస్తున్న రూ అలాంటి అన్యాయపు అక్రమాలను అరికట్టవలసిందిగా పోలీస్ పై అధికారులకు ఇలాంటి బెదిరింపు లను అరికట్ట వలసిందిగా విజ్ఞప్తి ఇట్లు. తమ విధేయుడు ముప్పిడి మారయ్య సామాజిక ఉద్యమకారు డు ముప్పిడి మారయ్య, సెల్లు నెంబర్ 9492186783.

# పర్యాటకులకు సరికొత్త అనుభూతిని అందించడమే కూటమి ప్రభుత్వం ధ్యేయం

- **రాష్ట్ర శాసనసభ ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవిలి**

**మారేడుమిల్లి-సత్యనిష్ఠ**

పోలవరం జిల్లా ప్రకృతి ప్రేమికులకు, పర్యాటకులకు సరికొత్త అనుభూతులు అందించే క్రమంలో కూటమి ప్రభుత్వం దూసుకుపోతోందని రాష్ట్ర శాసనసభ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. ఆంధ్రప్రదేశ్ అటవీశాఖ అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో మంగళవారం అరోమా కానోపి ట్రైల్ ప్రాజెక్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభోత్సవం చేశారు. దీనిని మారేడుమిల్లి అటవీశాఖ కార్యాలయంలో ఆన్లైన్ సమావేశం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమెకు పర్యాటక, అటవీశాఖల సిబ్బందితో పాటు స్థానిక కూటమి నేతలు ఘనస్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన ఆన్లైన్ ప్రారంభాన్ని తిలకించారు. అనంతరం సమావేశంలో ఆమె మాట్లాడుతూ మారేడుమిల్లి పర్యాటకానికి ఆధునిక హంగులు కూటమి నేతృత్వంలో తీసుకు వస్తున్నట్లు పేర్కొన్నారు. మన మారేడుమిల్లి అడవులలో లభించే సహజ సిద్ధమైన ఔషధ మొక్కలు, సుగంధ ద్రవ్యాల తోటల మధ్య అటవీ సంపద మరియు సువాసనలు వెదజల్లే వృక్ష సంపద లకు ఎలాంటి విఘాతం కలగ కుండా దీనిని నిర్వహణ చేస్తున్నట్లు స్పష్టం చేశారు. దట్టమైన అడవులలో ఎత్తైన చెట్ల పైభాగాలను తాకుతూ వాటి మధ్య గుండా వెళ్లేలా నడక మార్గాలను ఏర్పాటు చేసి పర్యాటకులను ఆకర్షించే ఒక నవీనకాలానికి సరిపోయే ఒక సరికొత్త విధానాలకు శ్రీకారం చుడుతున్నట్లు తెలిపారు. దీనితో అడవి అందాలను, పక్షులను పైనుంచి వీక్షించడానికి ఇది అద్భుత మైన అవకాశం కల్పిస్తుంద న్నారు. అడవుల ప్రాముఖ్య తను, వృక్ష సంపద మరియు జీవవైవిధ్యాన్ని, పర్యాటకు లకు వివరించేందుకు ప్రత్యేక ఇంటర్ ప్రెటేషన్ సెంటర్లు ఈ ప్రాజెక్టులో భాగంగా ఉంటాయన్నారు. వీటి ద్వారా గిరిజన సంస్కృతి ఎ జీవనోపాధికి చాలా మేలు జరుగుతుందన్నారు. తద్వారా స్థానిక గిరిజన తెగలకు ఉపాధి కల్పించడం లో ఈ ప్రాజెక్ట్ కీలక పాత్ర పోషిస్తుందన్నారు.



**మారేడుమిల్లికి రానున్న అంతర్జాతీయ గుర్తింపు**

పర్యాటక అభివృద్ధితో మన మారేడుమిల్లికి అంతర్జా తీయ స్థాయిలో మంచి గుర్తింపు వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రకృతి సొగసులకి అనువైన మన ప్రాంతంలో ఇలాంటి బృహత్తర ప్రాజెక్టులు ఏర్పాటుతో అంతా మేలే జరుగుతుం దన్నారు. అడ్వెంచర్ మరియు నేచర్ టూరిజం డెస్టినేషన్‌గా అటవీ శాఖ ఇలాంటి సరికొత్త సదుపాయాలను అందుబాటులోకి తేవడం మనకు ఒకరకంగా ప్రయోజనమే అని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు మారేడుమిల్లి పర్యాటక ప్రాంతాలు సందర్శించే ప్రకృతి ప్రేమికులకు మరపురాని అనుభూతిని ఇస్తుందన్నారు.

**విబిజీ రాంజీ ఉద్యోగుల సమస్యల కై కృషి**

విబిజీ రాంజీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై ప్రభుత్వం దృష్టిలో పెడతానని రాష్ట్ర శాసన సభ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి స్పష్టం చేశారు. మారేడుమిల్లిలో మంగళవారం పర్యటించిన ఆమెకు వి బి జి రాంజీ ఉద్యోగుల నాయకులు మందపల్లి రామచంద్రయ్య ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందించారు. అందులో గత 7 సంవత్సరాల నుంచి జీతభత్యాల పెంపు, తదితర సమస్యలపై విన్నవించారు. దీనిని ప్రభుత్వం దృష్టిలో పెట్టేందుకు చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆమె వెంట ఎస్టీ కమిషన్ సభ్యులు గొర్లె సునీత, రాష్ట్ర దూదేకుల కార్పొరేషన్ సభ్యులు షేక్ సుభానీ, మండల పార్టీ అధ్యక్షులు గురుకు శేషు కుమార్, మొల్లేరు సొసైటీ అధ్యక్షులు పాము అర్జున్, జనసేన నియోజకవర్గ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ కుర్ల రాజశేఖర్ రెడ్డి,టి ఎన్ ఎస్ ఎఫ్ ప్రతినిధి పల్లాల రాజ్ కుమార్ రెడ్డి,ఐటీడీపి నియోజకవర్గ అధ్యక్షులు పాము రాంబాబు,మాజీ ఎంపీపీ గొర్లె శ్రీకాంత్, తెదేపా రాష్ట్ర రైతు విభాగం ప్రతినిధి కనిగిరి రాంబాబు, జనసేన మండల పార్టీ అధ్యక్షులు మల్ల దుర్గా ప్రసాద్, పాపోలు శ్రీనివాసరావు,విశాలాక్షి, యువత అధ్యక్షులు బేశెట్టి సత్య కుమార్,మండల పార్టీ నాయకులు కర్రి సన్యాసిరెడ్డి,తెలుగు యువత అధ్యక్షులు మల్ల బలరాం,మాజీ మండల పార్టీ అధ్యక్షులు భీశెట్టి అప్పాజీ, మాజీ సర్పంచ్ వీరవల్లి జార్జి,సాదల ప్రేమ కుమార్ రెడ్డి,మాజీ ఎంపిటీసీ కొరగని సువర్ణ రాజు,కానేం లక్ష్మి,యూనిట్ ఇంచార్జి అందాల సూర్య నారాయణ రెడ్డి, కత్తుల రత్న రెడ్డి,షేక్ భాషీర్,తదితరులు పాల్గొన్నారు.

**రైతుల కష్టాలు తీర్చేది కూటమి ప్రభుత్వం**

రైతుల సంక్షేమం విషయం లో ఎలాంటి రాజీలేకుండా కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందని రాష్ట్ర శాసనసభ ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి అన్నారు. రంప చోడవరం మండలం ఐ.పోలవరం లో తహసీల్దార్ బాలాజీ అధ్యక్షతన మంగళవారం మీ భూమి- మీహక్కు కార్యక్రమా న్ని నిర్వహించారు. మరియు రాజవొమ్మంగి మండలం వంచంగి గ్రామంలో తహసీల్దార్ స్వామి అధ్యక్షతన మంగళవారం మీ భూమి -మీ హక్కు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆయా కార్యక్రమాల్లో ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతుల పట్టాలు, భూముల విషయంలో అనైతికంగా వ్యవహరించిందని పేర్కొన్నారు. హక్కుదారులైన రైతుల పాసు పుస్తకాలలో హక్కుదారుల ఫోటోలు కూడా లేకుండా వ్యవహారం చేయడం దారుణమ న్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాజముద్రతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాల అందిస్తున్నట్లు స్పష్టం చేశారు. అలాగే ప్రస్తుతం మంజూరు చేస్తున్న హక్కు పత్రాలు భవిష్యత్తులో కూడా ఎవరు మార్చలే కుండా పకడ్బందీగా చేస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని స్పష్టం చేశారు. అనంతరం ఆమె చేతుల మీదుగా ఇటీవల రీ- సర్వే చేసిన రైతులకు రాజ ముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకా లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పెంటపాటి అనంత మోహన్, సొసైటీ అధ్యక్షులు ముప్పన కేశవ్, నియోజక వర్గ ఎస్టీ విభాగం అధ్యక్షులు పండా బాపన్న దొర అనే బాబీ, అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు అడబాల బాపిరాజు, తెదేపా నాయకులు గణజాల తాతారావు, మాజీ ఎంపిటీసీ మనోహర్, కారం శేషయమ్మ , తమదాల సత్యనారాయణ, గట్టి మాణిక్యం, ఊర వీరభద్రరావు, నందా రాంబాబు, ఉల్లి సత్తిబాబు, కుప్పిలి శ్రీను, ఎలిశెట్టి అప్పన్న, జనుమూరి రాజబాబు, ఆకూరి అబ్బాయి రెడ్డి, సుమర్ల సోమరాజు, కొచ్చారాజు, జర్త సత్తిబాబు, జనసేన మండల పార్టీ అధ్యక్షులు బొదిరెడ్డి. త్రిమూర్తులు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## తలసేమియా బాధితుల కోసం కోదాడలో మెగా రక్తదాన శిబిరం

**కోదాడ -అక్టోబర్ 6 (సత్యనిష్ఠ)** ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రజా జీవితంలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభసందర్భంగా, ఆయన 76వ జన్మదినోత్స వాన్ని పురస్కరించు కుని దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న సేవా సంకల్ప్ అభియాన్లో భాగంగా కోదాడ నియోజకవర్గ స్థాయి లో తలసేమియా వ్యాధిగ్రస్తుల కోసం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. కోదాడ పట్టణంలోని పెరక హాస్టల్‌లో నిర్వహించిన ఈ రక్తదాన శిబిరాన్ని సూర్యాపేట జిల్లా బీజేపీ అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు డా. టి.ఎన్. విద్యాసాగర్ మాట్లాడుతూ, తలసేమియా బాధితులకు తరచూ రక్తం అవసర మవుతుందని, రక్తదానం ద్వారా వారి ప్రాణాలను కాపాడటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రక్తదానం



చేయడం ఒక గొప్ప సామాజిక సేవ అని, యువత పెద్ద సంఖ్యలో రక్తదాన కార్యక్రమాల్లో పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమం లో కోదాడ నియోజకవర్గానికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు, యువత, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు. ఈ రక్తదాన శిబిరం మల్లె బోయిన వెంకటేష్ బాబు, కొదుమూరి ప్రవీణ్ కుమార్ పర్య వేక్షణలో విజయ వంతంగా నిర్వహించబడింది. తలసేమియా బాధితుల కోసం నిర్వహించిన ఈ సేవా కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కార్యక్రమ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు."రక్తదానం -- ప్రాణదానం" అనే సందేశం తో నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా సమాజం లో రక్తదానం పై అవగాహన కల్పించడంతో పాటు, తలసేమియా బాధితులకు అండగా నిలిచేలా ప్రజల్లో సేవా భావాన్ని చాటి చెప్పారు. కార్యక్రమం లో వంగవీటి శ్రీనివాస్ రావు, కటుకోజు నాగేంద్ర చారి, ప్రవీణ్, గోధేశ్ లక్ష్మణ్, పురుషోత్తం రెడ్డి, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కృషి

**కోదాడ -అక్టోబర్ 6 (సత్యనిష్ఠ)** విద్యారంగానికి ప్రజా ప్రభుత్వ అధిక ప్రాధాన్యత పిల్లల పౌష్టికా ఆహారము 60 వేల మంది విద్యార్థుల కోసం మునగాలలో మెగా కిచెన్, ఉత్తమ్ పద్మావతి విజ్ఞప్తి తో సింగరేణి నుంచి 9.60 కోట్ల సహకారం వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే గడ్డిపల్లి పాఠశాల పూర్తి చేసేందుకు ఆదేశం ప్రజా ప్రభుత్వం విద్య అభివృద్ధికి వ్యాప్తంగా, కోదాడ ప్రాంతంలో విద్యారంగం లో శాశ్వత మార్పులు తీసుకు రావడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం భారీ పెట్టుబడులు పెడుతుందని ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, భారీ నీటి పారుదల మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారు. గ్రామీణ ప్రాంతం లోని పేద కుటుంబాల పిల్లలకు విద్యార్థుల ఆరోగ్యం చదువు భవిష్యత్తు కు భరోసా కల్పించేలా ప్రభుత్వ కార్యక్రమా లను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. సూర్యాపేట జిల్లాలో మునగాల లో మంగళవారం విక్రమార్క శంకుస్థాపన చేశారు.



అనంతరం గడ్డిపల్లిలో 200 కోట్లతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పనులను పరిశీలించి పురోగతిని సమీక్షించారు. రోజుకు 60000 మందికి పౌష్టిక అల్పాహారం మునగాల కిచెన్ ద్వారా సూర్యాపేట జిల్లాలోని ఒక వెయ్యి 29 ప్రభుత్వ పాఠశాల లకు జూనియర్ కళాశాల లో చదువుతున్న దాదాపు 60 వేల మంది విద్యార్థుల కు ప్రతి రోజు అందించనున్నారు. హరే కృష్ణ మూవ్మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ సహకారం తో ఏర్పాటు చేస్తున్న ఈ వంట శాలలో ఆహార తయారీ విద్యా సంస్థలకు పంపిణీ సమగ్ర వ్యవస్థను రూపొందిస్తున్నా మన్నారు. ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి చేసిన విజ్ఞప్తితో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఈ ప్రాజెక్టుకు 9.60 కోట్ల ఆర్థిక సహకార అందిస్తుందని భట్టి విక్రమార్క మాట్లాడరూ. పిల్లలకు పౌష్టికాహారం అందించడం వారి ఆరోగ్యం చదువు భవిష్యత్తు పెట్టుబడి పెట్టడమే అన్నారు. సంక్షేమ కార్యక్రమాల ను ఉచితలకు చూడొద్దని సూచించారు. కుటుంబాలను బలోపేతం చేసి ప్రజలు రాష్ట్ర అభివృద్ధిలో మరింత సమర్థవంతంగా భాగస్వాముల అవ్వాలని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ అభిమానులు, కోదాడ నియోజక వర్గ ముఖ్య నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు. పౌష్టికాహారం నాణ్య మైన విద్య ఆధునిక వసతులుకలిగిన మెగా కిచెన్ ప్రత్యేక ప్రాధాన్య ఇస్తున్నామని చెప్పారు.

# సురక్షిత రహదారుల నిర్మాణమే లక్ష్యం..

- **ఎన్ హెచ్-65ను 6o2 లేన్లుగా విస్తరించాలి**
- **మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**

**గుజరాత్ (ఏక్తానగర్)- అక్టోబర్ 6( సత్య నిష్ఠ):** గుజరాత్ రాష్ట్రంలోని నర్మద జిల్లా ఏక్తానగర్‌లో స్టాచ్యూ ఆఫ్ యూనిటీ ప్రాంగణంలో నిర్వహిస్తున్న చింతన్ శివిర్--2026 రెండో రోజు కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి “సురక్షిత రహదారుల రూపకల్పన -- ప్రమాణాల నుంచి అమలు వరకు” అనే అంశంపై జరిగిన ప్రత్యేక సెషన్‌కు అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రహదారి భద్రతకు ప్రమాణాలు రూపొందించడం మాత్రమే కాకుండా, వాటిని క్షేత్రస్థాయిలో సమర్థంగా అమలు చేసి ప్రజలకు సురక్షిత రహదారులు అందించడమే అసలు లక్ష్యమన్నారు. 2030 నాటికి రోడ్డు ప్రమాద మరణాలను 50 శాతం తగ్గించాలంటే కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. మంత్రి నితిన్ గడ్కరీకి ఈ సెషన్‌కు అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్యానెల్ చర్చలో ప్రత్యేక కార్యదర్శి వినయ్ కుమార్ రాజావత్, జాయింట్ సెక్రటరీ సీహెచ్. సింగ్, ఐఆర్‌సీ సెక్రటరీ జనరల్ రాహుల్ గుప్తా, ఐఐటీ కాన్పూర్ ప్రొఫెసర్ నితిన్ సక్సేనా, ఐఐటీ మద్రాస్ ప్రొఫెసర్



వెంకటేశ్ బాలసుబ్రమణియన్, ఎన్‌హెచ్ఐడీసీఎల్ డైరెక్టర్ అమరేంద్ర కుమార్, ఎన్‌హెచ్ఏఐ చైర్మన్ సంతోష్ యాదవ్, మోర్త్ కార్యదర్శి ఉమాశంకర్ తదితరులు పాల్గొన్నారు. రోడ్డు భద్రతలో స్వీడన్ “విజన్ జీరో”, ఆస్ట్రేలియా “సేఫ్ సిస్టమ్” వంటి అంతర్జాతీయ నమూనాలను అధ్యయనం చేసి భారత పరిస్థితులకు అనుగుణంగా అమలు చేయాలని మంత్రి సూచించారు. డిజైన్, నిర్మాణం, నిర్వహణ ప్రతి దశలోనూ భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, రోడ్డు భద్రత ఆడిట్లు నిరంతర ప్రక్రియగా కొనసాగాలని పేర్కొన్నారు. స్వతంత్ర రోడ్డు భద్రత అంబుడ్స్‌మన్ లేదా సేఫ్టీ అథారిటీ ఏర్పాటు అంశాన్ని పరిశీలించాలని సూచించారు. భూసేకరణ, రైట్ ఆఫ్ వే, సర్వీస్ రోడ్లు, పాదచారుల వసతులు, బస్ బేలు, ఫుట్‌పాత్‌లు, లైటింగ్, ట్రాఫిక్ కామ్మింగ్ చర్యలు రహదారి భద్రతలో కీలకమని తెలిపారు. బ్లాక్ స్పాట్లను గుర్తించడం మాత్రమే కాకుండా అక్కడ శాశ్వత ఇంజినీరింగ్ పరిష్కారాలు అమలు చేయాలని అన్నారు. ఇంటెలిజెంట్ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్స్, సీసీటీవీ నిఘా, జీఐఎస్ ఆధారిత సేఫ్టీ మ్యాపింగ్, డ్రోన్లు, డిజిటల్ రోడ్ ఇన్వెంటరీ వంటి సాంకేతి కతలను విస్తృతంగా వినియోగించాలని సూచించారు. హైదరాబాద్--విజయవాడ జాతీయ రహదారి-65పై నిత్యం జరుగుతు న్న ప్రమాదాలపై మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం 17 బ్లాక్ స్పాట్ల వద్ద ఫ్లైఓవర్ల నిర్మాణం జరుగుతున్నప్పటికీ, ట్రాఫిక్ భారాన్ని దృష్టిలో ఉంచుకుని ఎన్ హెచ్-65ను అత్యాధునిక సాంకేతికతతో 6o2 లేన్లుగా విస్తరించాలని కేంద్రాన్ని కోరినట్లు తెలిపారు. ఈ అంశాన్ని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ దృష్టికి తీసుకెళ్లామని, త్వరలో కేంద్ర కేబినెట్ ఆమోదంతో పనులు ప్రారంభమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.దేశంలో 2023లో 1,72,890 మంది రోడ్డు ప్రమాదాల్లో మరణించారని, తెలంగాణలో 7,660 మంది ప్రాణాలు కోల్పోయారని మంత్రి తెలిపారు. రహదారి ప్రాజెక్టుల విజయాన్ని నిర్మించిన కిలోమీటర్లతో కాకుండా, కాపాడిన ప్రాణాల సంఖ్యతో కొలవాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, చీఫ్ ఇంజినీర్ (నేషనల్ హైవేస్) ధర్మారెడ్డి, చీఫ్ ఇంజినీర్ (ఆర్ ఆర్ ఆర్ ఒ సి ఆర్ ఐ ఎఫ్) వసంత్ నాయక్, చీఫ్ ఇంజినీర్ (స్టేట్ రోడ్స్ ఒ హెచ్ ఏ ఎం) బి. వెంకటేశ్వరరావు తదితర అధికారులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలి

- **అనుమతులు లేకుండా నడుస్తున్న కార్పొరేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి**
- **వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులను**
- **కనీస మౌలిక వసతులు కల్పించకపోవడం దారుణం**
- **ప్రైవేట్ పాఠశాలల అక్రమ ఫీజుల వసూళ్లపై సమగ్రంగా తనిఖీలు నిర్వహించాలి**
- **రీజినల్ జాయింట్ డైరెక్టర్ సోమిరెడ్డిని కలిసి విజ్ఞప్తి చేసిన బ కన్వీనర్ జాజుల లింగంగౌడ్**



**హైదరాబాద్-అక్టోబర్ 6( సత్యనిష్ఠ)** ప్రైవేట్ పాఠశాలలు, కార్పొరేట్ విద్యా సంస్థల్లో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ఇష్టారాజ్యంగా వేలాది రూపాయల ఫీజులు వసూలు చేస్తూ, అందుకు అనుగుణంగా కనీస మౌలిక వసతులు కల్పించకపోవడం దారుణమని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ అన్నారు.అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలను నిర్వహిస్తున్న కొన్ని విద్యా సంస్థలు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి భారీగా ఫీజులు వసూలు చేస్తున్నారాయని ఆయన ఆరోపించారు. పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన తరగతి గదులు, తాగునీరు, మరుగుదొడ్లు, ఆటస్థలాలు, భద్రతా ప్రమాణాలు తదితర మౌలిక వసతులు సక్రమంగా ఉన్నాయా లేదా అనే విషయంపై అధికారులు సమగ్రంగా తనిఖీలు నిర్వహించాలని కోరారు. ప్రభుత్వ నిబంధనలను పాటించకుండా పాఠశాలలను నిర్వహిస్తున్న యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, అనుమతులు లేని విద్యా సంస్థలను గుర్తించి వాటిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.అదే విధంగా తల్లిదండ్రులపై ఆర్థిక భారం పడకుండా ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల వసూళ్లను నియంత్రించే దుకు ప్రభుత్వం సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సమస్యలపై రీజినల్ జాయింట్ డైరెక్టర్ సోమిరెడ్డి గారిని కలిసి బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ వినతిపత్రం సమర్పించి, అక్రమ ఫీజుల వసూళ్లు, అనుమతుల